# బడి నుంచి నారు మడికి!

**పొలంలో నాట్లు వేసిన విద్యార్థులు**



చిన్నశంకరంపేట మండలం ప్రాథమికోన్నత పాఠశాల కొర్విపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురువారం పొలం బాట పట్టారు. వరి మడిలో దిగి విద్యార్థులు సందడి చేశారు. ఉత్సాహంగా పొలంలో పనుల్లో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ పనుల పట్ల విద్యార్థులకు అవగాహన కోసం గ్రామంలోని పరిసర ప్రాంతంలో మధ్యాహ్నం విద్యార్థులను తీసుకొని పోయి వ్యవసాయంపై పలు అంశాలు విద్యార్థులకు ఉపాధ్యాయులు సాగు అంశాలపై అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవితో పాటు సహ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. - చిన్నశంకరంపేట, (సిరి న్యూస్):


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, జులై 18, 2025 | సంపుటి-1 సంచిక-218 పేజీలు-13

The Largest Readers Local Digital Daily






# పర్యావరణ పరిరక్షణ నిశ్శబ్ద విప్లవం

- ఎక్కడ ప్లాస్టిక్ ఉండదో.. అక్కడ పచ్చదనం ఉంటుంది
- స్టీల్ బ్యాంకులతో ఎంతో మేలు
- స్టీల్ పాత్రలో ఆహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం
- మహిళలే ప్రగతి సారథులు
- మానవసేవ చేయడం ఎంతో అదృష్టం
- గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే సంపూర్ణ స్వాతంత్రం
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ


వివరాలు 4లో


పర్యావరణ పరిరక్షణ నిశ్శబ్ద విప్లవంవలె వ్యాప్తి చెందినప్పుడే సమాజం పచ్చగా ఫరిడవిల్లుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం, ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ... స్టీల్ బ్యాంకులు పర్యావరణ రక్షణ కవచాలుగా వర్ధిల్లుతాయని అన్నారు. క్యాన్సర్ మొదలగు వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి ప్లాస్టిక్ కు దూరంగా ఉండడం అనివార్యమన్నారు. ఎక్కడ ప్లాస్టిక్ ఉండదో అక్కడ పచ్చదనం ఉంటుందన్నారు. స్టీల్ బ్యాంక్ ప్రభావం ఆటోమొబైల్ , ఐటీ విప్లవంల కంటే గొప్పదన్నారు. సమాజ ఆరోగ్య కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం ఉద్యమంలో ముందుకు సాగాలంటే మహిళలు ప్రధాన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. - సిద్దిపేట ప్రతినిధి, (సిరి న్యూస్)

# మహిళలే మహారాణులు

- రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సహకారాలు మహిళలు అందిపుచ్చుకోవాలి-మంత్రి వివేక్
- మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి-ఎంపీ రఘునందన్
- అన్ని రంగాల్లో మహిళలే ముందుండాలి : ఎమ్మెల్సీ అంజిరెడ్డి


3




# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అందోల్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకు నీరందిస్తాం
- పంటల సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల
- చెరువులు, కుంటలు నింపుతాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ


2




# చంపుతానని బెదిరిస్తున్నాడు!

- ఎమ్మెల్యే అనుచరుడిపై గిరిజన నాయకుడి ఫిర్యాదు
- రాత్రివేళల్లో వాట్సాప్ కాల్స్ చేసి వార్నింగ్..
- హవేళీఘణపూర్ పోలీసులకు ఫిర్యాదు


2


# మెదక్‌లో బీఆర్ఎస్ దుకాణం బంద్!

- మా జోలికి వస్తే ఊరుకోం
- పడుకున్న నన్ను లేపితే ఎలా ఉంటుందో చూపిస్తా
- కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు


2








# వేళకు రారు తాళం తీయరు!

- మధ్యాహ్నం దాటినా కనిపించని సిబ్బంది
- ఇంద్రేశం గ్రామ పంచాయతీ దుస్థితి
- ఫోన్ చేసినా స్పందించని కార్యదర్శి
- అందుబాటులో ఉండని అధికారులు, సిబ్బంది
- వెనుదిరిగి పోతున్న ప్రజలు
- నిద్రావస్థలో పంచాయతీ అధికారులు


4


# సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో ఏసీబీ సోదాలు

- సబ్ రిజిస్టర్ కార్యాలయం లోకి డాక్యుమెంటర్లు వెళ్లకూడదు
- అమ్మేవాళ్లు, కొనేవాళ్లు మాత్రమే ఉండాలి
- ఏసీబీ సోదాలలో రూ. 7,550 నగదు గుర్తించిన అధికారులు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ సుదర్శన్


5




# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- అందోల్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకు నీరందిస్తాం
- పంటల సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల
- చెరువులు, కుంటలు నింపుతాం
- సింగూరు జలాలతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పుల్కల్ లోని కెజిబివి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ లను తనిఖీ చేసిన మంత్రి



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ ,చౌటకూర్, ఆందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గం లోని ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు రకు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. సింగూరు నుండి ఆకట్టుకు నిరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### పుల్కల్ లోని విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి

మండల కేంద్రమైన పుల్కలోని, కేజీబీవీపీ పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల నుండి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మర్చనున్నట్లు తెలిపారు. ఆయా విద్యాసంస్థ లోని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టడంతో పాటు , సి ఎస్ ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కళాశాల ల్లో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డివో పాండు, ఈ ఈ ఇరిగేషన్ భీమ్, సింగూర్ డ్యామ్ డి ఈ నాగరాజు, ఏ ఈ మహిపాల్ రెడ్డి, శకుంతల సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ తొలగింపు

- రోడ్డ వద్ద ప్రమాదకరంగా ఉండడంతో వేరే చోట బిగించిన విద్యుత్ శాఖ అధికారులు
- సిరి కథనానికి స్పందించిన అధికారులు

**వెల్దుర్తి, జులై 17 (సిరిన్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలోని, వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారంను డ్రైనేజీ పక్కనుండి తొలగించి రోడ్డుకు దూరంగా పెట్టిన విద్యుత్ శాఖ అధికారులు. వర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. ఈనెల 12న సిరి దినపత్రికలో * ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అనే శీర్షికన వచ్చిన కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, విద్యుత్ శాఖ అధికారులు, రోడ్డుకు దూరంగా ట్రాన్స్ఫా రాన్ని బిగించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పక్కన ఉన్న డ్రైనేజీ కూడా పూర్తిగా చెత్తాచెదారం తీసివేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి బలరాం రెడ్డి, విద్యుత్ శాఖ లైన్మెన్ నర్సింలు, ఇతర విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.






# మెదక్ లో బీఆర్ఎస్ దుకాణం బంద్!

- మా జోలికి వస్తే ఊరుకోం
- పడుకున్న నన్ను లేపితే ఎలా ఉంటుందో చూపిస్తా
- కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు

**మెదక్ ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్):** పడుకున్నమైనంపల్లిని లేపితే ఎలా ఉంటుందో చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీకి మైనంపల్లి హన్మంతరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరారని, ఇకపై నాతో పెట్టుకుంటే బావ, బామ్మర్ది కి చుక్కలు చూపిస్తానని కేటీఆర్ హరీష్ రావులను ఉద్దేశించి అన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో గ్రౌండ్ లో ఉంటామని మమ్మల్ని ఎదుర్కోవాలంటే ఫీల్ లోకి రావాలని సవాల్ విసిరారు. మీడియాపై దాడి చేస్తే ఊరుకోమని, కేసీఆర్ ఫ్యామిలీకి వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ ఆంధ్ర, తెలంగాణ ఫీలింగ్ తీసుకువస్తున్నారని విమర్శించారు. కానీ తమకు అందరూ ఒకటేనని కుల, మత, వర్గ బేధాలు లేవని, మా జోలికొస్తే ఊరుకోమన్నారు. చిల్లర రాజకీయాలు చేసి మీడియాలపై దాడి చేస్తే బీఆర్ఎస్కు చెందిన టీ న్యూస్, నమస్తే తెలంగాణ మీద దాడి చేస్తామని హెచ్చరించారు.

# చంపుతానని బెదిరిస్తున్నాడు!

- ఎమ్మెల్యే అనుచరుడిపై గిరిజన నాయకుడి ఫిర్యాదు
- రాత్రివేళల్లో వాట్సాప్ కాల్స్ చేసి వార్నింగ్..
- హవేళీఘణపూర్ పోలీసులకు ఫిర్యాదు

**మెదక్, జూలై 17(సిరిన్యూస్):** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అనుచరుడు తనను రాత్రివేళల్లో వాట్సాప్ కాల్ చేస్తూ చంపుతానని హెచ్చరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన గిరిజన నాయకుడు హవేళీఘణపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ సత్యనారాయణకు గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడు పేర్కొన్న వివరాలు ఇలావున్నాయి. మెదక్ పట్టణ అరబ్ గల్లికి చెందిన మైసన్ బిన్ అబ్దుల్లా అనే వ్యక్తి తనను కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరిస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీకి చెందిన గిరిజన నాయకుడు రంజిత్ నాయక్ తెలిపారు. ఇటీవల ఓ వాట్సాప్ గ్రూపులో చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రంగారావుకు బెల్ వచ్చినందున దానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఆ గ్రూపులో పోస్ట్ చేయడం జరిగిందన్నారు. అది చూసిన మై సన్ బిన్ అబ్దుల్లా రాత్రి 11 గంటలకు కాల్ చేసి లంబడోడా నిన్ను చంపి పడేస్తా..మా ఎమ్మెల్యే గురించి ఇలాంటి ఫోటోలు పెడితే జైల్లో పెట్టిస్తానంటూ బెదిరించినట్లు తెలిపారు. సదరు వాట్సాప్ గ్రూపులో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఎలాంటి ఫోటోలు గానీ, వీడియోలు గానీ పెట్టకూడదని వాట్సప్ కాల్ ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. మైసన్ బిన్ అబ్దుల్లా నుండి తనకు ప్రాణహాని ఉన్నందున అతనిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హవేళీఘనపూర్ ఎస్సై సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శీను నాయక్, పూల్సింగ్ నాయక్, తరుణ్ నాయక్ ఉన్నారు.



# మహిళలే మహారాణులు



- మహిళా ఆర్థిక స్వలంబనే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సహకారాలు మహిళలు అందిపుచ్చుకోవాలి-మంత్రి వివేక్
- మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి-ఎంపీ రఘునందన్
- అన్ని రంగాల్లో మహిళలే ముందుండాలి
- మహిళలకు డ్రైవింగ్ లో శిక్షణ ఎంతో అవసరం
- శిక్షణ నిమిత్తం కారు ఇస్తా-ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**మెదక్ ప్రతినిధి, జులై 17(సిరి న్యూస్):** అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెంది రాజకీయంగా, ఆర్థికంగా ఏదుగాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె అన్ని సంక్షేమ పథకాలు వారి అభ్యున్నతికే నని జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వేవిక్ అన్నారు. గురువారం నాడు మెదక్ కలెక్టరేట్ లో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాల్లో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డిలతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ.... 2014లో 60 వేల కోట్ల అప్పులు ఉన్న రాష్ట్రాన్ని బిఅర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్లకు తీసుకెల్లి ఖజానా మొత్తం ఖాళీ చేసిందని ఆరోపించారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీల కోసం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అన్నీ అప్పులేనని అయినప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంతో పాటు మహాలక్ష్మి పథకం, 500 కి గ్యాస్ సిలిండర్ తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. ముక్యంగా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం పావలా వడ్డీని వడ్డీలేని రుణాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలనే గరీబి హటావో స్కీం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంతో మాట్లాడి తెలంగాణకు ప్రత్యేక నిధులు తీసుకురావాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావును మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు..మన రాష్ట్రం నుంచి కేంద్రానికి చాలా టాక్స్ లు కడుతున్నందుకు నిధులు కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అన్నారు. వడ్డీ లేని రుణాలు మహిళలకే వెళ్లినప్పుడు కుటుంబం బాగుపడుతుంది తదనంతరం రాష్ట్రంతో పాటు దేశం బాగుపడుతుందన్నారు.10 సంవత్సరాలు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ జిల్లాలో 9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటికి పరిమితం కావొద్దు రాజకీయాలకు రావాలని పిలుపునిస్తూ రాబోయే కాలంలో మహిళలే మహారాణులు అవ్వాలని కోరారు. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ సునీత విలియమ్స్, మల్లోతు పూర్ణను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలనీ కోరారు. 33 శాతం రిజర్వేషన్ ను మహిళలు ఉపయోగించుకోవాలనీ కోరారు. కేంద్రం, రాష్ట్రం ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు..రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని దానికి తగ్గట్టుగా కొత్త రేషన్ దుకాణాలను మహిళా పేరిట ఇవ్వాలని మంత్రిని కోరారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలనలో రాష్ట్రం బ్రహ్మాండమైన అభివృద్ధి కొనసాగుతుంది అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బ్యాంక్ లింకేజ్ ద్వారా 35 కోట్లు, వడ్డీ లేని నాలుగు కోట్ల ఇవ్వడం జరుగిందాన్నారు. మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... మహిళలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అందించే సహకారాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదిగి కుటుంబ భారంలో పాలుపంచుకోవాలని సూచించారు. స్వయం ఉపాధితో ఉత్పత్తి చేసే వస్తువులను విక్రయించేందుకు ప్రత్యేక మహిళ షాపింగ్ మాల్సు కూడా ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. అంతేకాకుండా ముఖ్యంగా మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవాలని సూచిస్తూ తన వంతుగా మహిళలు డ్రైవింగ్ నేర్చుకునేందుకు తన స్వంత డబ్బులతో ఒక కార్ డిఆర్డిఏ వారికి అందజేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమాతో పాటు నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావుతో పాటు దాదాపు వెయ్యి మంది మహిళా శక్తి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మూల మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

- సూచిక బోర్డు లేక వాహనదారుల ఇబ్బందులు

**దౌల్తాబాద్, జూలై 17 (సిరి న్యూస్) :** వాహనదారులకు, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రహదారులను నిర్మిస్తుంది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రామాయంపేట గజ్వేల్ రహదారిపై దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు శేరిపల్లి బందారం,మొండి చింత,గోవిందాపూర్,తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రధాన మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు లేవు. దీంతో తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. మూల మలుపుల వద్ద చెట్లు అడ్డుగా ఉండడంతో అటుగా వచ్చే వాహనాలు సైతం కనిపించడంలేదు. ప్రధాన మూలమలుపులో హెచ్చరిక బోర్డు లేక ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదంలో బారిన పడుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్లు,భవనాల శాఖ అధికారులు స్పందించి వెంటనే మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రైవేట్ ట్రావెల్ బస్సులతో ట్రాఫిక్ జామ్

- సాయంత్రం అయితే ప్రైవేట్ టూరిస్ట్ బస్సుల హారన్ల మోత
- ప్రజలకు తప్పని ఇక్కట్లు

**అమీన్ పూర్ జూలై 17 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట వెళ్లే 100 ఫీట్ల రోడ్డు సాయంత్రం అయితే చాలు ప్రైవేట్ బస్సులతో కిక్కిరిసి పోతుంది, వివిధ రాష్ట్రాలకు దూర ప్రయాణాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు రోజంతా నర్రగూడెం మైదానంలో నిలుపుకొని సాయంత్రం అయితే చాలు అక్కడనుండి బీరంగూడ కమాన్ జాతీయ రహదారి వద్దకు చేరుకొవడానికి పదుల సంఖ్యలో బస్సులు ఒకేసారి రోడ్డుపైకి రావడంతో 100 ఫీట్ల రోడ్డు కిక్కిరిసిపోయి భారీగా ట్రంప్ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది, బీరంగూడ కమాన్ జాతీయ రహదారి వద్దకు చేరుకొని అక్కడ ప్రయాణికులను ఎక్కించుకొని దూర ప్రాంతాలకు తీసుకెళ్లే బస్సులు ఇక్కడ ప్రజలకు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి, ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీసులు ట్రాఫిక్ ను అదుపు చేసి పనులు పక్కనపెట్టి వివిధ కూడలిలో వారికిచ్చే టార్గెట్లను పూర్తి చేయాలని డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెంట్, రాంగ్ రూట్, అంటూ వచ్చే ప్రజలకు చలాన్లు వేస్తూ నిమగ్నం అయిపోయారని ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పూర్తిగా చేతులెత్తేసి ప్రైవేటు బస్సులకు వత్తాసు పలుకుతున్నారని ప్రజలు బహిరంగగానే చర్చించుకుంటున్నారు, వందల సంఖ్యలో ఉన్న కాలనీలకు, రింగ్ రోడ్డు కనెక్టివిటీ, మరియు పలు గ్రామాలకు వెళ్లే ప్రజలు, ఉద్యోగస్తులకు ఇదే ప్రధానమైన రోడ్డు కావడంతో సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నామని, ఇప్పటికైన ట్రాఫిక్ నియంత్రణ అధికారులు స్పందించి ఈ ట్రాఫిక్ సమస్యను నిలువరించాలని స్థానిక ట్రాఫిక్ నుండి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.





# పర్యావరణ పరిరక్షణ నిశ్శబ్ద విప్లవం






- ఎక్కడ ప్లాస్టిక్ ఉండదో.. అక్కడ పచ్చదనం ఉంటుంది
- స్టీల్ బ్యాంకుతో ఎంతో మేలు
- స్టీల్ పాత్రలో ఆహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం
- మహిళలే ప్రగతి సారథులు
- మానవసేవ చేయడం ఎంతో అదృష్టం
- గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే సంపూర్ణ స్వాతంత్రం
- తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**సిద్దిపేట ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :** పర్యావరణ పరిరక్షణ నిశ్శబ్ద విప్లవంవలె వ్యాప్తి చెందినప్పుడే సమాజం పచ్చగా ఫరిడవిల్లుతుందని తెలంగా ణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం, ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, దివ్యా దేవరాజన్ సేర్ప్ సీఈవో, దాన కిషోర్ ,కలెక్టర్ లు హైమవతి ,పమేలా సత్పతి స్నేహ శబరిష్ , ఇతర అధికారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండు వందల డెబ్బై ఆరు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఇక నుండి పెళ్ళిళ్ళు, శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమం చేపట్టారు. స్టీల్ బ్యాంక్ లో టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్,వాటర్,టీ గ్లాస్ లు, కప్స్,డిష్ లు,బకెట్లు,చెంచాలు,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు అందులో ఉన్నాయి. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... స్టీల్ బ్యాంకులు పర్యావరణ రక్షణ కవచాలుగా వర్ధిల్లుతాయని అన్నారు. క్యాన్సర్ మొదలగు వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి ప్లాస్టిక్ కు దూరంగా ఉండడం అనివార్యమన్నారు. ఎక్కడ ప్లాస్టిక్ ఉండదో అక్కడ పచ్చదనం ఉంటుందన్నారు. స్టీల్ బ్యాంక్ ప్రభావం ఆటోమొబైల్ , ఐటీ విప్లవంల కంటే గొప్పదన్నారు. సమాజ ఆరోగ్య కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం ఉద్యమంలో ముందుకు సాగాలంటే మహిళలు ప్రధాన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయని,నాకు రాజ్ భవన్ లో పొన్నం ప్రభాకర్ భర్తన్ బ్యాంకు గురించి చెప్పినపుడు చాలా నచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు, సంపూర్ణ స్వాతంత్రం గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే వస్తుందని, గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే,మనం దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. నేను ప్రతి మహిళకి చెప్పేది ఒక్కటే మీరు నాయకురాలు అవ్వండని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అంటే కేవలం ఒక చిన్న గ్రూప్ కాదని, ఎస్ హెచ్ జి ఉద్యమం, మహిళా సాధికారత ఉద్యమమన్నారు. ఈ సంస్థ ని ఒక చిన్న సంస్థగా పరిగణించకుండా.. అది ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు.


### 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకుల పంపిణీ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ నియోజకవర్గంలోని 160 గ్రామాలకు చెందిన 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇందులో 300 , 400 , 500 కిట్లు ఉన్నట్లు చెప్పారు. అనారోగ్యాల బారి నుంచి నియోజకవర్గ ప్రజలను రక్షించే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు .340 హోటల్లో 3400 స్టీల్ గ్లాసులు పంపిణీ చేసామన్నారు. 74 వేల రైస్ ప్లేట్లను సరఫరా చేసినట్టు పేర్కొన్నారు. అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పుగా ఉన్న ప్లాస్టిక్ ని తగ్గించి భావితరాలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ప్లాస్టిక్ వాడమని ప్రమాణం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ హైమావతి కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ స్టీల్ బ్యాంకులను గ్రామాలలో జరిగే అన్ని రకాల ఫంక్షన్లు, శుభకార్యాలు, ప్రభుత్వ కార్యక్రమాలలో ఉపయోగించడం మూలంగా మహిళా సంఘాలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని,స్టీల్ పాత్రలో ఆహారం, త్రాగునీరు తీసుకోవడం మూలంగా ప్రజల ఆరోగ్యానికి కూడా మంచి జరుగుతుందన్నారు. కావున ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వేళకు రారు తాళం తీయరు!




- మధ్యాహ్నం దాటినా కనిపించని సిబ్బంది
- ఇంద్రేశం గ్రామ పంచాయతీ దుస్థితి
- ఫోన్ చేసినా స్పందించని కార్యదర్శి
- అందుబాటులో ఉండని అధికారులు, సిబ్బంది
- వెనుదిరిగి పోతున్న ప్రజలు
- నిద్రావస్థలో పంచాయతీ అధికారులు



**పటాన్‌చెరు, జూలై 17(సిరిన్యూస్):** పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కార్యాలయం తాళం తీయకపోవడంతో పనుల నిమిత్తం వచ్చే ప్రజలు విసుగుపోతూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంద్రేశం గ్రామ పంచాయతీని ప్రభుత్వం ఇటీవలే మున్సిపల్ గా మారుస్తున్నామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంకా గేజిట్ రాకపోవడంతో పంచాయతీ గానే కొనసాగుతుంది. అయితే పంచాయతీ కార్యాలయం గురువారం మధ్యాహ్నం వరకు కూడా తాళం వేసి ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు నిరాశ ఎదురయింది. భారీగా అభివృద్ధి చెందుతూ పలు కాలనీలు విస్తరించి మేజర్ గ్రామపంచాయతీగా ఏర్పడిన ఇంద్రేశం కార్యాలయానికి ఇంటి పన్ను, నల్లా బిల్లులు, నూతన గృహ నిర్మాణానికి అనుమతుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలు పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఉన్న కార్యదర్శి సుభాష్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కూడా ఫోన్ ఎత్తకపోవడంతో పలువురు దుర్భాషలాడుతున్నారు. పంచాయతీలో కార్యదర్శి సుభాష్ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తున్నారో అర్థం కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఇంద్రేశం కార్యదర్శితో పాటు సంబంధిత అధికారులపై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శల ◌న్నాయి. ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఉన్నత అధికారులు స్పందించి పంచాయతీ సేవలను మెరుగుపరిచి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# వంతెన నిర్మాణం పూర్తయ్యేనా?







- ఎనిమిది ఏళ్లు గడిచినా అసంపూర్తిగానే..
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

**ఝరాసంగం, జులై 17 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన.. ప్రభుత్వాలు మారిన కొన్ని పనులు ప్రారంభ దశలోనే ఉండిపోయాయి.మండల పరిధిలోని ఝరాసంగం,చిలపల్లి రహదారిపై నూతన వంతెన గత ఎనిమిది ఏళ్ల క్రితం మంజూరు అప్పట్లో ఆ వంతెన పూర్తయితే పొట్టిపల్లి, బర్దిపూర్, చిల్లపల్లి తాండ, ఎల్గోయి గ్రామాలకు వెళ్లే వాహనదారులు, ప్రజల ఇబ్బందులు తప్పుతాయని అందరూ భావించారు. కానీ అప్పట్లో వంతెన నిర్మాణం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పను లు ప్రారం భించి చేతులు దులుపుకొని వెళ్లి పోవ డంతో ఆ వంతెన నిర్మాణ దశలోనే నిలిచిపోయింది. 2017 ఆగస్టు 11న ప్రధానమంత్రి సడక్ యోజన నిధుల క్రింద సుమారు 55 లక్షలు నిధులతో మంజూరైన ఈ వంతెన నిర్మాణ దశలోనే నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం బర్దిపూర్,పొట్టిపల్లి చిలపల్లి చిలపల్లి తండా, ఎల్గోయి గ్రామాల ప్రజలతో పాటు కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే మహారాష్ట్ర,కర్ణాటక భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పం దించి వంతెన నిర్మాణానికి అదనపు నిధులను మంజూరు చేయించి అసంపూర్తిగా ఉన్న వంతెనను పూర్తి చేయగలరని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### రూ. 70 లక్షలు అవసరం : శశిధర్ రెడ్డి, పిఆర్ఏఈ



అసంపూర్తిగా ఉన్న వంతెనకు పూర్తి చేయాలంటే దాదాపు 70 లక్షల నిధులు అవసరమవుతాయని వాటిని మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు తయారుచేసి పంపించడం జరిగింది.

### ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం : ఎండీ ఆరిఫ్, చిలపల్లి గ్రామస్తుడు



రహదారిపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అకస్మాత్తుగా గ్రామంలో ఎవరికైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి వెళ్లాలంటే కష్టంగా మారిందని త్వరలో వంతెన పూర్తి చేసి ఇబ్బందులు దూరం చేయాలి.

# భూ వివాదం!

- బీడీఎల్ పోలీస్ స్టేషన్ లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ
- న్యాయం జరిగే వరకూ పోరాడుతా
- భూ యజమాని నర్సింగ్ గౌడ్

**బీడీఎల్ భానూర్ (పటాన్ చెరు), జులై 17 (సిరి న్యూస్) :** బీడీఎల్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఓ భూమి విషయంలో వివాదం చోటు చేసుకుంది. ఇరు వర్గాల మధ్య జరిగిన భూ వివాదంలో బీడీఎల్ ఎస్ హెచ్ఓ కల్పించుకుని ఒక వర్గానికి మద్దతు పలుకుతున్నారని ఆరోపిస్తూ పోలీసు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసిన సదరు భూ యజమాని నల్లగండ్ల నర్సింగ్ గౌడ్. తనకు న్యాయం జరిగేదాకా పోరాడుతానని విలేకరులకు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..పాటి గ్రామంలో 186సర్వే నెంబర్ లో తనకు 38 గంటల భూమి ఉందని తెలిపారు. 185 సర్వేనెంబర్ కు చెందిన ప్లాట్ల యజమానులు తమ స్థలంలోకి వచ్చి తమ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ భూమిపై ఏడి సర్వే కూడా తమకు అనుకూలంగా ఉన్న తమ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నించడం ఇందుకు ఎస్ హెచ్ఓ సహకరించడం తమకు ఇబ్బందిగా మారింది అన్నారు. దీనిపైన ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు. కాగా సివిల్ తగాదాలు



కోర్టులో తేల్చుకోవాలని లా అండ్ ఆర్డర్ కాపాడడమే పోలీసుల బాధ్యత అని, ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని బీడీఎల్ సీఐ స్వామి గౌడ్ తెలిపారు. ఆయన బీడీఎల్ పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. ఎంతటి వివాదమైనా చట్ట పరిధిలోనే వ్యవహరిస్తాం అన్నారు. రాజకీయ పలుకుబడి, బెదిరింపు వ్యవహారాలు పోలీసులను ఏమీ చేయలేవని పాటి భూ వివాదంలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామన్నారు.



# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు. గురువారం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో ని రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ను, జ్వరం సర్వేను పరిశీలించి, మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునిపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో భూభారతి ప్రోగ్రెస్, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై మునిపల్లి తాసిల్దార్, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారికి సూచించారు.

# సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఏసీబీ సోదాలు



- ఏసీబీ సోదాలలో రూ. 7,550 రూపాయలు నగదు గుర్తించిన అధికారులు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ సుదర్శన్

**సదాశివపేట, జులై 17 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం నాడు మధ్యాహ్నం ఏసీబీ అధికారులు కార్యాలయంలోకి తనిఖీకి వెళ్లడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఏసీబీ అధికారి డిఎస్పి సుదర్శన్ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ కు అనుమతి ఉండదు. రిజిస్ట్రేషన్ చేపించేవాళ్లు, అమ్మే వాళ్ళు మాత్రమే ఉండాలి. కానీ ఇక్కడ చూస్తే డాక్యుమెంట్ రైటర్లు లేనిది పనిచేయడం లేదని తెలుస్తుంది. అదేవిధంగా 7,550 రూపాయల నగదు ను గుర్తించాం. రిజిస్ట్రేషన్ అయిన తరువాత డాక్యుమెంట్లను డిస్పాచ్ చేయాలి. కానీ దాదాపు 30 రిజిస్ట్రేషన్ అయినా డాక్యుమెంట్లు సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనే ఉన్నాయి. అదేవిధంగా ఫ్లాట్స్, వెంచర్స్ లలో రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లపై ఓనర్స్ నెంబర్ మాత్రమే ఎంటర్ చేయాలి. కానీ ఇక్కడ డాక్యుమెంట్ రైటర్ల నెంబర్లు ఎంటర్ చేసి ఉంచడం గమనించాం. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని ఫైల్స్ సరిగా మెయింటైన్ చేయడం చేయడం లేదని ఏసీబీ అధికారి డి.ఎస్.పి సుదర్శన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సోదాలో ఏసీబీ అధికారులు రమేష్, వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికంగా ఎదగాలి

- మహిళలు వ్యాపారాలలో అభివృద్ధి సాధించాలి
- రాష్ట్ర మహిళలు రోల్ మోడల్ ఉండాలి
- వివేక్ వెంకటస్వామి




**నర్సాపూర్, జులై 17 (సిరి న్యూస్) :** ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా గురువారం రోజు నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ గార్డెన్ నిర్వహించిన కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శిక్షణ ,కర్మాగారాలు, గనుల భూగర్భ శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న కొల్చారం,చిలిపిచెడ్ ,వెల్దుర్తి శివం పేట్, హత్నూర, కౌడిపల్లి మండలాల స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, ప్రమాద బీమా ,రుణ బీమా మహిళా సంఘాలకు ఇస్తున్నామని నియోజకవర్గంలో లబిదారులకు నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి ,షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు వివేక్ మాట్లాడుతూ మహిళలు రాష్ట్రం రోల్ మోడల్ ఉండాలని ఉద్దేశంతో స్వయం శక్తితో ఎదగాలని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కృషి చేస్తుంది నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలు అందిస్తామని వాటిని కార్డు రూపంలో ఇవ్వడం జరుగుతుందని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ తో 46వేల కోట్ల తో పాటు 5 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలు అభివృద్ధి కోసం 15 వేల కోట్లు విడుదల చేశామని పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని రాష్ట్రంలో 119 ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేస్తామని నాణ్యమైన విద్య కోసం పదివేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పది లక్షల రూపాయలు అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాహసిల్దార్ శ్రీనివాస్ ,సిబ్బంది నాయకులు, పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ కు 25 శాతం రిజర్వేషన్‌కు కృషి చేయాలి

- యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి




**జహీరాబాద్ జూలై 17 (సిరి న్యూస్)** పట్టణంలోని అల్లోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికీ అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ. నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిస్థానం కృషి చెయ్యాలని యువ జన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి అన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం,సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్,NSUI పాత్ర మరువలేనిదని చెప్పారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్,NSUI నిర్వహించిన పోరా టాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,జహీరాబాద్ అసెంబ్లీ NSUI అధ్యక్షుడు విష్ణు,జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు జి.కిరణ్ కుమార్ గౌడ్,సుభాష్ యాదవ్, సునీల్, రాఘవేంద్ర ముదిరాజ్ మరియు సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్, నంద కిశోర్, మాణిక్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి గ్రామ సమస్యల వినతి

**హత్నూర, జులై 17 (సిరి న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాల బలోపితం మహిళా సంక్షేమ పథకాలను వివరించడానికి వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి నర్సాపూర్ సాయి కృష్ణ గార్డెన్ లోని గురువారం హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు మర్యాదపూర్వకంగా బొకేతో షాలుతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని మంత్రి కి బహుకరించడం జరిగింది. మంత్రి గడ్డం వివేక్ కు గ్రామ సమస్యల వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో వివరిస్తూ సంగారెడ్డి మెయిన్ రోడ్డు నుండి నస్తీపూర్ గ్రామం లోపల వరకు డాంబర్ రోడ్ మరమ్మత్తులు చేసి నూతన డాంబర్ రోడ్ సాంక్షన్ చేయగలరని అదేవిధంగా బటర్ఫ్లై లైట్స్ మూడు సాంక్షన్ చేయగలరని, అదేవిధంగా నస్తిపూర్ గేటు వద్ద బస్టాండ్ కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కి టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వరిగుంతం కృష్ణ నస్తీపూర్ గ్రామ సమస్యలను వినతి పత్రం ద్వారా తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నస్తీపూర్ గ్రామస్తులు యూత్ కాంగ్రెస్ విలేజ్ కోఆర్డినేట్రీ నీరుడి అనిల్ యూత్ కాంగ్రెస్ నాయకుడు గొడుగు నరసింహులు, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్టీ కమిషన్ మెంబర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

**నారాయణఖేడ్ జూలై 17 (సిరి న్యూస్) :** సిర్గాపూర్ మండల్ గైరాన్ తండాకు వచ్చిన ఎస్టీ కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్,ను కలిసి శాలువతో సత్కరించి స్వాగతం పలికిన బిజెపి నాయకులు ఖేడ్, అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, మండల అధ్యక్షులు దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఏకనాథ్, మైపాల్ రెడ్డి, లోకేష్ స్వామి, వెంకట్ రెడ్డి, మేకల జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.





# తీన్మార్ మల్లన్నకు పరామర్శ

**జహీరాబాద్ జూలై 17 (సిరి న్యూస్) :** తీన్మార్ మల్లన్న ను ఈనెల 12 వ తేదీన మన ప్రాంతానికి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే, ఆ సభలో కల్వకుంట్ల కవిత గురించి మాట్లాడారని, 13వ తేదీన తీన్మార్ మల్లన్న కార్యాలయం పై జాగృతి కార్యకర్తలు దాడి చేయడం జరిగింది. దాడి జరిగినందుకు యావత్తు తెలంగాణ బీసీ నాయకులు, తీన్మార్ మల్లన్న టీమ్ మెంబర్స్ అందరు కూడా కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మని తగలబెట్టడం జరిగింది. ఏదైతే దాడి జరిగిందో ఆ దాడిలో తీన్మార్ మల్లన్న చేతికి గాయాలవ్వడం జరిగింది, కావున, గురువారం హైదరాబాద్ లో వారి కార్యాలయంలో జ్యోతి పండాల్, రాయికోటి నర్సింలు కలిసి తీన్మార్ మల్లన్నను పరామర్శించడం జరిగింది.

# ఘనంగా బోనాల పండుగ

**హత్నూర, జులై 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో, దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కాసాల 12 వార్డు లో ఆలయాల వద్ద గురువారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు .బోనాల పండుగ ను పురస్కరించుకొని గ్రామంలోని దేవాలయాలను పూలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు పూజలు నిర్వహించారు.బోనాల పండగ సందర్భంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు బోనాలను ఊరేగింపులు చేసి పోచమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి అక్కడ అమ్మవారికి బోనం సమర్పించి తమ తమ మొక్కులు తీర్చుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు మంచిగా పండి రైతన్నలు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రజలు , స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మెదక్‌లో సందడే సందడి

- మెదక్ లో చందన బ్రదర్స్ వస్త్ర ప్రపంచం
- ప్రారంభించిన సినీ తార అందాల బేబీ వైష్ణవిచైతన్య
- జబర్దస్త్ నటి నటులు వర్ష, ఫైమ, నూకరాజు



**మెదక్ కలెక్టరేట్ జులై 17 (సిరి న్యూస్):** మెదక్ ప్రజ లు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్న సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం జన సందోహంతో ఘణంగా జరిగింది. ప్రముఖ సినీనటి కుమారి వైష్ణవిచైతన్య ప్రారంభించారు. అందరికి అందుబాటు ధరలలో వన్ స్టాప్ మాల్ సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) మెదక్ లో ప్రారంభించబడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. షోరూం మేనేజింగ్ డైరెక్టరు జానా సురేష్ గారు మాట్లాడుతూ 40 సంవత్సరాల అనుబంధ సంస్థ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతి చోటా అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రజల మన్ననలతో నెం.1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని, మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో మెదక్ 8వ బ్రాంచ్ విషయంలోనైతే షోరూం తీర్చిదిద్దడంలో గాని, ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే వస్త్రాలు ఎంపిక చేయడంలోగాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామనడంలో తమకు అపారమైన నమ్మకంమందని తెలియజేశారు. అన్ని ఆదాయ వర్గాలకూ అందుబాటు ధరలలో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలనూ అలానే మోడ్రన్ ఫ్యాషన్ దుస్తులు అందించడంలో మరింత ముందుటామని అదే తమ విజయరహస్యమని తెలియజేసారు. ప్రారంభోత్సవం ఆషాడం, శ్రావణ మాసం వేడుకల సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై తగ్గింపు ధరల తో మా కస్టమర్స్ కి అందుస్తున్నాము అని అన్నారు. ప్రముఖ సినీనటి కుమారి వైష్ణవిచైతన్య మాట్లాడుతూ తాము సిబియస్ (చం దన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం లో భాగం కావడం ఎంతో సంతోషకరమని, ఎందుకంటే మెదక్ లో ప్రతి చిన్న అవసరానికి, అది ఇంట్లో ఏ శుభకార్యాలకైనా, షూటిం గ్ కాస్ట్యూంలకైనా తాము మొదటిగా వెళ్ళేది సిబియస్ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ కేనని, ఇక్కడ లభించే డిజైన్లూ వెరైటీ లూ వేరెక్కడా లభించవని, అందుకే ఇది హైదరాబాదీల ఫేవరిట్ షోరూంగా మారిందని అ న్నారు. ఇక మొదటిగా తామే షాపింగ్ చేయా లని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయింది ముఖ్యంగా స్త్రీల సంతోషం పట్టనలవికాకుండా ఉంది. ప్రారంభోత్సవ ఆఫర్లతో అతి తక్కువ ధరలతో ఉన్న చీరలను చూసి మురిసిపోతూ షాపింగ్ బుట్టలలో చీరలను నింపేయడం ప్రతి ఫ్లోర్లోనూ కనిపించింది.

# ఆరుతడి పంటలు మేలు

- రైతులకు జొన్నలు, మినుముల మినీ కిట్ల పంపిణీ
- మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్



**కౌడిపల్లి జులై 17 (సిరి న్యూస్):** ఈ వాన కాలంలో వర్షా బావ పరిస్థితుల దృశ్య రైతులు వరికి ప్రత్యాయమాయంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని రైతు వేదికలో జాతీయ ఆహార పోషక భద్రత పథకం కింద అర్హులైన రైతులకు మినుములు, జొన్నల మినీ కిట్లను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎ ఓ స్వప్న మాట్లాడుతూ.. ఈ వాన కాల సీజన్లో వర్ష బావ పరిస్థితుల్లో వరి పంట వేసుకుంటే నీటికి ఇబ్బంది అవుతుందని వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటలు అయితే తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల విస్తరణ అధికారిని సాహితీ ,, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉడకని గుడ్లు

- నాణ్యత లేని ఆహారం
- అంగన్‌వాడీ కేంద్రంపై తీవ్ర ఆరోపణలు



**పాపన్నపేట జూలై 17 (సిరి న్యూస్)** మండల పరిధిలోని నాగుసానిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తీవ్ర నిర్లక్ష్యంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు నాణ్యత లేని ఆహారం, ఉడకని గుడ్లు అందిస్తున్నారని, టీచర్ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవికి ఫిర్యాదు చేశారు. గురువారం నాగుసానిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజర్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు అంగన్‌వాడీ టీచర్ యాదమ్మపై పలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఉడకని గుడ్లు పిల్లలకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని, సరిగా ఉడకని గుడ్లు పెడుతున్నారని తల్లిదండ్రులు వాపోయారు. దీనివల్ల పిల్లలకు వాంతులు, విరోచనాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్ సమయపాలన పాటించడం లేదని, సకాలంలో పౌష్టికాహారం, గుడ్లు ఇవ్వడం లేదని తల్లిదండ్రులు తెలిపారు.కేంద్రంలో పిల్లలకు ఎలాంటి బోధన జరగడం లేదని, వారికి చదువు చెప్పడం లేదని ఆరోపించారు. అధికార దుర్వినియోగం, బెదిరింపులు నేను సీనియర్ టీచర్‌ను, నాకు ఎవరూ ఏమీ చెప్పలేరు అంటూ టీచర్ బెదిరింపులకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. టీచర్ తన ఇంటిలోనే కేంద్రాన్ని నడుపుతూ, విధులను విస్మరించి వ్యక్తిగత పనులు చేసుకుంటుందని, ప్రశ్నిస్తే అసభ్యంగా ప్రవర్తిస్తుందని పేర్కొన్నారు. సమయానికి ముందే పిల్లలను ఇంటికి పంపించే ప్రయత్నం చేస్తుందని, గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందున ఇది తమను ఆందోళనకు గురిచేస్తుందని తల్లిదండ్రులు తెలిపారు.ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్ యాదమ్మపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దండోల సామెల్, చల్మటి రమేష్, సుల్తాన్ మల్లేశం, బీరప్ప, ఖాదర్ తదితరులు పాలొన్నారు.

**అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి వివరణ**

పిల్లల తల్లిదండ్రులు బుధవారం రాత్రి ఫోన్ చేసి సమాచారం అందించారని, దాని ఆధారంగా గురువారం తనిఖీ చేశానని సూపర్‌వైజర్ శ్రీదేవి తెలిపారు. గ్యాస్ పైప్ లీక్ కావడంతో గుడ్లు సరిగా ఉడకలేదని, అయితే పౌష్టికాహారం బాగానే ఉందని ఆమె వివరణ ఇచ్చారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును పై అధికారికి పంపిస్తానని శ్రీదేవి పేర్కొన్నారు.



# గురువారం గురుపీఠంలో ప్రత్యేక పూజలు

- గురుపీఠం చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్



**శివంపేట్, జులై 17 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠమునకు వచ్చిన భక్తులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ , కొడకంచి శ్రీనివాస్ గౌడ్ , మెదక్ జిల్లా బీసీ నాయకులు బండారి గంగాధర్ ,శివంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజీపేట పద్మ వెంకటేశ్వర్, పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెదక్ జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన



- పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో కార్యకర్తల ముఖ్యసమావేశం

**మెదక్ టౌన్, జూలై 17 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలోని భారతీయ రాష్ట్ర సమితి కార్యాలయంలో గురువారం బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వల్లాస్ రాధా మల్లేశం గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైనటువంటి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్ పట్టణానికి విచ్చేయనున్నారు. నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీగా చౌరస్తా లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపడతారని తెలిపారు. ర్యాలీ గా కొనసాగుతూ కౌడిపల్లి, కొల్చారం మండలాల మీదిగా ఏడుపాయల వన దుర్గా మాత ఆలయానికి వెళ్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం మంబోజిపల్లి నుంచి మెదక్ పట్టణానికి భారీ ర్యాలీ గా వెళ్లి సాయి బాలాజీ గార్డెన్ లో నాయకులు, కార్యకర్తలతో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలనీ, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, జిల్లా నాయకులు నాగరాజు, శేఖర్, లోకేష్, రంజిత్ రెడ్డి, మధు, శ్రీనివాస్ మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, వీణ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపునకు పోరాటం కొనసాగిద్దాం



**చిన్నశంకరంపేట జూలై 17 (సిరి న్యూస్):** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథితులుగా అధ్యక్షులు బాచుపల్లి పాండు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహాజన సోషలిస్టు పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఉషన్న గల మురళీ మాదిగ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుండి అన్ని మండల కేంద్రాల్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పెన్షన్ లబ్ధిదారులతో గ్రామ మండల జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి వికలాంగుల తో పాటు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత కార్మికులు చేనేత కార్మికులు బీడీ కార్మికులు ప్రతి ఒక్కరు పెన్షన్ పెంపు కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు విహెచ్పిఎస్ ను బలోపేతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సంజీవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుమార్ సహాయ కార్యదర్శి సంధి గళ్ళ భూమయ్య జిల్లా నాయకులు చిప్ప కృష్ణ శంకరంపేట మండల నాయకులు రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముత్తిగల జనార్ధన్ పాల్గొన్నారు.

# విలువలు లేని వ్యక్తి పంజా విజయ్ కుమార్



- మంచి గుర్తింపు ఇచ్చిన పార్టీకి నమ్మకద్రోహం చేశాడు
- సీనియర్లను కాదని అవకాశం ఇస్తే వెన్నుపోటు
- బీజేపీ పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి

**రామాయంపేట జూలై 17 (సిరి న్యూస్) :** విలువలు లేని వ్యక్తి నిజాంపేట మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ అని బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఆరోపించారు. పార్టీలో సీనియర్ నాయకులను కాకుండా విజయ్ కుమార్ బడుగు బలహీన వర్గాల వ్యక్తిగా గుర్తించి పార్టీ మెదక్ అసెంబ్లీ టికెట్ ఇస్తే గెలవలేక పోయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అయినా పార్టీ నాయకులు అధిష్టానం ఏమాత్రం నిరాశ చెందకుండా పార్టీ గౌరవించడం జరిగినది అన్నారు. కానీ విజయ్ కుమార్ మాత్రం ఏ మాత్రం విశ్వాసం లేకుండా పార్టీకి వెన్నుపోటు పొడవడం సమంజసం కాదన్నారు. పార్టీలో చాలామందికి విలువలు ఉన్నాయని అలాంటి వాటిలో పనిచేసే అదే పార్టీని నిందించడం ఆయన విజ్ఞతకి వదిలేస్తున్నామన్నారు. వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారే ఇలాంటి వ్యక్తులను ఎవరు నమ్మకూడదని అన్నారు. ప్రజా సేవకు ముందుకు వస్తున్నానని గొప్పలు చెప్పుకోవడం కాదు అదే ప్రజల కోసం నమ్ముకున్న కార్యకర్తల కోసం పనిచేస్తే ఏ పార్టీలో ఉన్న గుర్తింపు ఉంటుందన్నారు. కానీ బిజెపి దేశం కోసం ప్రజల కోసం నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎల్లప్పుడు పనిచేస్తుందని విషయం అందరికీ తెలిసింది అన్నారు. పంజా విజయ్ కుమార్ భవిష్యత్తులో రాజకీయంగా అణిగిపోవడం ఖాయమన్నారు.

## బోనాల ఉత్సవాలకు
# ముస్తాబైన గడికోట



**పెద్ద శంకరంపేట జులై 17 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని ఈనెల 20వ తేదీన ఆదివారం పెద్ద శంకరంపేటలోని చారిత్రాత్మకమైన రాణి శంకరమ్మ గడికోట లో శ్రీ మహాకాళి దుర్గామాత అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించబడును.. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారి చిత్రపటంతో తొట్టెలా పూజా సామాగ్రిని శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి భాజా భజంత్రీలతో గడి కోటకు తీసుకు వెళ్ళి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి గడికోట వరకు బోనాల ఉత్సవాలు నిర్వహించబడును.. కావున అధిక సంఖ్యలో మహిళలు. యువకులు గ్రామ పెద్దలు గ్రామస్తులందరూ ఉత్సవాలలో పాల్గొనాలని గడికోట ఉత్సవ కమిటీ తెలిపారు

# పాత వేతనాలు చెల్లించాలి

- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు



**చేగుంట జులై 17 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్స్,యూనియ న్, పిలుపుమేర కు చేగుంట లో ఎంపీడీవో చిన్నారెడ్డికి మూడు నెలల వేతనాలు రాని కారణంగా వారాంతపు మీటింగ్ ను బహిష్కరిస్తూ ఎంపీడీవో కి మెమోరాండం ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై. మాణిక్యం ఉపాధ్యక్షులు వి. వెంకటేశం ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్ రెడ్డి ,సత్తయ్య, స్వామి, రాజా గౌడ్ ,యాదగిరి ,రామస్వామి, బాబయ్య, ఆంజనేయులు, కృష్ణమూర్తి ,కుమార్, లక్ష్మి, ఏసుమని,సీనియర్ మేట్స్,పాల్గొన్నారు

# బాల్య వివాహాలకు దూరం ఉండండి




**చిన్నశంకరంపేట జూలై 17 (సిరి న్యూస్) :** బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో గుర్తింపు పొందాలని తూప్రాన్ సబ్ డివిజన్ షీ టీం అధికారి గంగామణి తెలిపారు. గురువారం చిన్నశంకరంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, అక్రమ రవాణా, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కర్రే పోచయ్య, ప్రభాకర్, బాలరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ గురు పరంపరను కొనసాగించాలి




**నర్సాపూర్ జూలై 17 (సిరి న్యూస్) :** గురు పౌర్ణమి సంబరాలలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో యునివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల,ఎల్లంకి జూనియర్ ,డిగ్రీ, కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ యా జీ సి సభ్యులు ప్రొఫెసర్ శివరాజ్ పాల్గొన్నారు భారతీయ శిక్షణ మండలి తెలంగాణ ప్రాంత అధ్యక్షులుగా ఉన్న ప్రొఫెసర్ శివరాజ్ మాట్లాడుతూ గురు శిష్యుల సంబంధాల గురించి భారతీయ సనాతన ధర్మ పాలన గురించి వివరించారు గురువులు విద్యార్థుల పట్ల అంకితభావం ఉండాలి అలాగే విద్యార్థులు గురువుల పట్ల గౌరవం, క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. వ్యాస పౌర్ణమి విశిష్టత ను వివరిస్తూ వ్యాస మహర్షి, వేదాల సారాన్ని అనుసరించాల్సిన విధానాలను అర్థం అయ్యే విధంగా ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు శిక్షణ మండలి పద్ధతి కార్యక్రమాలు విషయాలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పూజ సహా సంయోజకులు డాక్టర్ శివ శంకర్ యువ గతి విధి ప్రముఖ్ డాక్టర్ పూర్ణ చందర్, ఎల్లంకి కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు యూనివర్సిటీ గ్రాడ్యుయేషన్ కళాశాల ప్రిన్సిపల్ మహేశ్వర్ రెడ్డి, టీచింగ్ ,నాన్ టీచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి



**దౌల్తాబాద్, జూలై 17 (సిరి న్యూస్) :** యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ హోటల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలని సొంత వ్యాపారంతో ఆర్థికంగా ఎదగాలన్నారు.జీవితంలో స్థిరపడేందుకు ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగితే స్వయం ఉపాధి రంగంలో రాణించవచ్చని తెలిపారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్,మండల అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్, మాజీ జెడ్పీటీసీ రణం జ్యోతి,మాజీ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి, నాయకులు మోహన్ రావు,సయ్యద్ ఖలీలొద్దిన్, డప్పు శివరాజు,స్వామి తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



**మనోహరాబాద్, జులై 17 (సిరి న్యూస్) :** మండలంలోని గౌతోజి గూడెం గ్రామంలో ఐదు మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. గురువారం మంజూరైన ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి తాజా మాజీ ఉప సర్పంచ్ రేణు కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్, మైసయ్య, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్ ముగ్గులు పోసి భూమి పూజ చేశారు.

## నాయబ్ తహసీల్దార్‌కి సన్మానం

**వెల్దుర్తి జూలై 17 (సిరి న్యూస్) :**

వెల్దుర్తి మండల నాయబ్ తాసిల్దారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టి శ్రీనివాసును గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వెల్దుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రసాద్ రత్నకుమారి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల స్కీంలో పారదర్శకత పాటించాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్ కు వినతి



**మెదక్ టౌన్, జులై 17 (సిరి న్యూస్):** మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు విషయంలో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకపోవడంతో, నిజమైన అర్హులైన పేద కుటుంబాలు ఈ పథకం లబ్ధిని పొందలేకపోతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ మద్దతుతో ఎంపికలు జరుగుతున్నందున ఇది అన్యాయంగా మారిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెదక్ మరియు సిద్దిపేట మున్సిపాలిటీ లో నిజమైన లబ్ధిదారుల జాబితాను మంత్రి కి అందజేసిన రఘునందన్ రావు, వారికి న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ అవినీతిని బహిర్గతం చేయాలి

- ప్రతిపక్ష కౌన్సిలర్లు



**సిద్దిపేట టౌన్, జూలై 17 (సిరి న్యూస్) :** పట్టణ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని బట్టబయలు చేయాలని ప్రతిపక్ష కౌన్సిలర్లు రియాజ్ ఎల్లం కొత్తపల్లి వేణుగోపాల్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. చైర్మన్ తో పాటు అధికార పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లు అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాకి ఆనంద్, ఆలకుంట మహేందర్ పాల్గొన్నారు.

# అనిల్ కుటుంబానికి అండగా ఉంటాం

**కొల్చారం, జూలై 17 (సిరి న్యూస్) :** అనిల్ కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గత నాలుగు రోజుల క్రితం దుండగుల కాల్పుల్లో మరణించిన మరేలి అనిల్ కుటుంబాన్ని పైతర గ్రామంలో గురువారం ఆయన పరామర్శించారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. తల్లిదండ్రులు, భార్య కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు 24 గంటల్లో హంతకులను అరెస్టు చేయాలని ఆయన కోరారు. దళిత సంఘాల నాయకులు పుర ప్రభాకర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎర్రం రవీందర్

**చేగుంట జులై 17 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరిన మక్కరాజ్ పెట్ గ్రామానికి చెందిన ఏర్రం రవీందర్ గుప్తా,ఈ కార్యక్రమంలో స్టాలిన్ నర్సిములు, మాజీ ఎఎంసి చైర్మన్ రజనకూ ప్రవీణ్ కుమార్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, అయిత పరం జ్యోతి, నదీమ్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సిద్దిపేట గడ్డ.. గులాబీ అడ్డా



- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఖతం చేయాలి
- సిద్దిపేట అర్బన్ మండల ముఖ్యనాయకుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

**సిద్దిపేట టౌన్, జూలై 17 (సిరి న్యూస్) :** సిద్దిపేట గడ్డ ఎప్పటికీ గులాబి అడ్డ అని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పాలని బి ఆర్ ఎస్ నేతలు పిలుపునిచ్చారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో సిద్దిపేట అర్బన్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధి వెనక బాటుకు గురైందన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు.. సిద్దిపేట గులాబీ జెండా ను పురుడు పోసుకుందని హరీష్‌రావు చేసిన అభివృద్ధి కృషి తో ఎన్నో దేశ రాష్ట్ర స్థాయి అవార్డులు తెచ్చుకొని దేశానికే సిద్దిపేట ఆదర్శం గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ని కనుమరుగు చేసిందని..అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని..కాంగ్రెస్ పార్టీ కి కర్రు కాల్చి వాత పెట్టె రోజులు దగ్గరికి వచ్చాయన్నారు. సిద్దిపేట అభివృద్ధికి,వెనక బాటు కు కారణం అయిన కాంగ్రెస్ పార్టీ ని నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, సీనియర్ నాయకులు బాల్ రంగం, బాల కృష్ణారెడ్డి, మండల సమన్వయ కర్త లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కొండం సంపత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, రైతు సమన్వయ అధ్యక్షులు జనార్ధన్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు పార్టీ నేతలు పలువురు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు




- మండల వ్యవసాయాధికారి సాయికిరణ్

**దౌల్తాబాద్, జూలై 17 (సిరి న్యూస్) :** ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందచవ్చని మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని గొడుగుపల్లిలో మెగా అయిల్ పామ్ ప్లాంటేషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం డ్రిప్పు కోసం 80 నుండి 100 శాతం రాయితీ, మొక్కలపై 90 శాతం రాయితీలు కల్పిస్తుందన్నారు.మొక్కలు నాటిన నుండి నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి రూ.4200 చొప్పున పెట్టుబడిసాయం అందిస్తుందన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించేందుకు రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని సూచించారు. నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటల సాగు చేపట్టుకోవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ తోటల సాగుపై ఎలాంటి సందేహాలున్నా ఉద్యాన, వ్యవసాయ అధికారులను సంప్రదించాల సూచించారు.ఆయనతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్,సునంద,రజినీకాంత్ తదితరులున్నారు.

## కన్నుల పండువగ వేంకటేశ్వర స్వామి

# వార్షిక కల్యాణ వేడుకలు



**దౌల్తాబాద్, జూలై 17 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ పద్మావతి అలమేల్మంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 33వ వార్షికోత్సవ కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా సాగాయి.గత మూడు రోజులుగా సాగుతున్న వార్షికోత్సవ వేడుకలు విష్ణుసహస్రనామ పారాయణము,స్వామి వారి ఎదురు కోలు, కోలాటము,హారతి,తీర్థప్రసాద వితరణ,స్వామి వారి కళ్యాణము,మహా అన్న ప్రసాద వితరణలతో నేటితో ముగిశాయి.ఎదురు కొలు ఊరేగింపు దౌల్తాబాద్ ప్రధాన వీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆది శివరాములు,జిల్లా రాములు గుప్త,పబ్బ అశోక్ గుప్త,సముద్రాల శ్రీశైలం గుప్త,శ్రీ గంప అంజయ్య గుప్త,గంప రవి గుప్త,ఇమ్మడి కిషన్ గుప్త,ఆది జగన్,బొందుగుల నారాయణ గుప్త,మురికి శ్రీనివాస్ గుప్త,మాశెట్టి నరేష్ గుప్త, చిటుమల్లి శ్రీనివాస్ గుప్త తదితరులు న్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు

# భోజనం అందించాలి

- మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి



**ఝరాసంగం జులై 17 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయాన్ని గురువారం మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి సందర్శించారు. వంటశాలలో ఎలా కోసం వండిన ఆహారాన్ని ఆమె పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందజేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని ప్రిన్సిపల్ ప్రిసిల్లా సూచించారు.561 మంది విద్యార్థులకు గాను 46 మంది విద్యార్థినిలు గైరాజరు ఉండడంతో ఆమె పని తీరుపై మండిపడ్డారు. చదువుపై విద్యార్థులకు శ్రద్ధ కలిగే విధంగా నీతిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యాలయంలోని పలు సమస్యలను ప్రిన్సిపల్ ప్రిసిల్లా మండల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా ప్రస్తుత విద్యాలయాన్ని పరిశీలించారు.

# పూర్వ విద్యార్థుల వితరణ



**కొండాపూర్ జూలై 17 (సిరిన్యూస్) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్కాపూర్ కు పూర్వ విద్యార్థులు 1999-2000 సం॥ బ్యాచ్ కు చెందిన శ్రీ సడాకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మల్కాపూర్ పాఠశాలకు 1,50,000 రూ॥ తో ఈ రోజు పెయింటింగ్ పనులు ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు శివన గారి లక్ష్మణ్, వీరేష్, పద్మారావు, షఫీ, వెంకటేష్, ఖాజా, రవి, మహేష్, వెం కట్రాములు, సుధాకర్, శంషాద్దీన్, దీపిక, కవిత, కళ్యాణి, మల్లిక, మణెమ్మ, అలీబాబా వారు పాఠశాల భవనాలకు పెయిటింగ్ వేయిస్తామని పేర్కొన్నారు.

# బోనాల ఊరేగింపు



**సదాశివపేట.జులై 17 (సిరి న్యూస్) :** గురువారం నాడు లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలకు పూజలు నిర్వహించిన అనంతరం బోనాలను ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ మందిరంలో అమ్మ వారికి పూజలు నిర్వహించి నైవేద్యాల సమర్పించి మొక్కలు తెచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, గడిల గణేశం, పోల మనోహర్, గోనె శంకర్, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# తండాకు రోడేది

## మూడు నెలల్లో రోడ్డు వేయకపోతే మళ్లీ వస్తా

**నారాయణఖేడ్ జూలై 17 సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల్ గైరన్ తాండ, రోడ్డు లేకపోవడంతో నరకం అనుభవిస్తున్న తండావాసులు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఇంకా కొన్ని తాండాలకు రహదారులే లేని పరిస్థితి ఉందని ఓ వ్యక్తి ఢిల్లీలోని కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో గురువారం జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, న్యూఢిల్లీ.. తండాను సందర్శించారు. తండా కు రోడ్డు సౌకర్యం లేదు. వర్షాకాలంలో అయితే వాగు పూర్తిగా పారుతుండడంతో నడవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. అత్యవసర సమయాల్లో వెళ్లేందుకు అంబులెన్సులు, కార్లు, బైకులు కాలి నడకన కూడా వెళ్లలేని దుస్థితి. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఈ తండాకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తండాకు చెందిన రాహుల్, అనే యువకుడు జాతీయ ఎస్టి కమిషన్ కు ఢిల్లీలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఢిల్లీ నుండి ఆ తండాకు జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ సందర్శించిన సంఘటన చేర్చనానీయమైంది.సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల్ లోని గైరాన్ తండాకు వెళ్లాలంటే నరకం అనుభవించాల్సిందే. వంగ్దల్ గ్రామం నుంచి తండాకు రెండు కిలోమీటర్ల దూరం ఉంది. తండాకు వెళ్లాలంటే వాగు ఉండటం వల్ల బ్రిడ్జ్ లేక రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారింది. దీంతో తండాకు చెందిన విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే కష్టమే. గిరిజనులు అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ప్రాణాలు కోల్పోతున్నారు. కొందరు వాగు వరద ఉధృతికి కొట్టుకపోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారినా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. దీంతో గ్రామానికి చెందిన రాహుల్, అనే వ్యక్తి ఢిల్లీలో పిహెచ్డి విద్యాభ్యాసం చేస్తున్నారు. రోడ్డు సౌకర్యం కోసం ఢిల్లీలో ఉన్న జాతీయ ఎస్టీ కమిషన్ కు కొన్ని నెలల క్రితం ఫిర్యాదు చేశాడు. దీంతో గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, గైరాన్ తండాను సందర్శించారు. గిరిజనులు తమ గోడును ఆయనతో వివరించారు. ఆయన కాలినడకనా తాండ పరిసరాలు రోడ్డు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ చాలా సిగ్గుచేటు ఇక్కడున్న రాజకీయ నాయకులు అధికారులు సిగ్గు శరం లేకుండా తిరుగుతుండ్రు పనిచేయాలని సోయి మరిచిపోయారు. ఓట్లు వేయించుకుంటున్నారు. పనులు చేయడం మరిచిపోతున్నారన్నారు. ఏమన్నా అంటే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అని అంటున్నారు. కాంట్రాక్టర్లకు సరియైన డబ్బులు ఇస్తే ఎందుకు ముందుకు రారు అని ఆయన అన్నారు. ఇక్క డ ఉన్న కాంట్రాక్టర్లు వేరే రాష్ట్రాల్లో వెళ్లి పనులు చేస్తు న్నారు. ఇక్కడనే వారికి కరెక్ట్ డబ్బులు ఇస్తే ఎందుకు వేరే రాష్ట్రాలకు వెళ్తారని ఆయన అన్నారు. పక్క రాష్ట్రాలు చూస్తే మిగులు బడ్జెట్ తో కాంట్రాక్టర్లకు ముందే డబ్బులు ఇస్తున్నారు అన్నారు. ఈ రాష్ట్రంలో మాత్రం కాంట్రాక్టర్లకు పనులు చేసిన డబ్బులు ఇవ్వడం లేదని ఎంతోమంది మిత్రులు నాకు తెలపడం జరిగింది అన్నారు. ఇప్పుడు కొత్త ప్రతిపాదన వచ్చిందంట గత ప్రభుత్వం చేసిన పనులకు ఇప్పుడు ఉన్న మినిస్టర్లకి రాజకీయ నాయకులకు కమిషన్ ఇవ్వాలంట.. మినిస్టర్లకి ఇక్కడున్న రాజకీయ నాయకులకి ఈ మాట నేనే స్వయంగా ఒక కమిషన్ గా కోర్ట్ పరిధిలో ఉన్న నేను మాట్లాడటం నాకే బాధేస్తుంది. కొంతమంది ఎస్టీ బిడ్డలు కాంట్రాక్టర్లుగా ఉండడం ఆ కాంట్రాక్టర్లకు పనులు చేసిన డబ్బులు రావడం లేదని నాకు తెలపడం జరిగింది. కొంతమంది గరీబ్ సర్పంచులు కూడా కంప్లైంట్ ఇవ్వడం మాకు బిల్లు రావడం లేదని మాకు ఉరి వేసుకుని చావడమే శరణ్యమని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు కమిషన్ అడుగుతున్నారు 15 నుండి 20% వరకు కమిషన్ అడుగుతున్నారని కాంట్రాక్టర్లు అందుకే తెలంగాణలో ముందుకు రావడంలేదని ఆయన అన్నారు. అందుకే నేమో ఇక్కడ కాంట్రాక్టర్లు దొరకడం లేదు. టెండర్లు వేసిన రావడం లేదు అంటే కారణం అదే కనబడుతోంది అన్నారు. ఇప్పుడు ఉన్న గవర్నమెంట్ సోయి తెచ్చుకొని ప్రజలకు పని చేస్తామని వచ్చిర్రు ప్రజలకు గత ప్రభుత్వం చేసిన దరిద్రాన్ని వదిలించి నీతివంతమైన పాలన చేస్తామని వాగ్దానం ఇచ్చి వచ్చారు. ముందు మీరు సోయి తెచ్చుకొని గతంలో అప్పుల పాలైన కాంట్రాక్టర్లకైనా మిగతా వాళ్లకైనా డబ్బులు చెల్లించి సరిగా ఇస్తే పనులు చక చక ముందుకు నడుస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. ఈ డబ్బులు ఇవ్వని పక్షాన రాబోయే కాలంలో మీరు కూడా చరిత్ర ఈనులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉన్న గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు ఆదేశించారు.

# విలీన గ్రామాలకు మౌలిక వసతుల రూపకల్పన

- ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్ జులై 17 (సిరి న్యూస్):** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలో విలీనమైన గ్రామాలలో నూతనంగ ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీరు, సీసీ రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం రెయిన్బో మెడోస్ కాలనీలో మంచినీటి నల్ల కనెక్షన్లను ప్రారంభించారు. అనంతరం ఐలాపూర్ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన గ్రామాలలో గల కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అమీన్పూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు, పంపిణీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విలీన గ్రామాల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి ఆచారాలు తెలుసుకోవాలి

- భవిత ఆధ్వర్యంలో బోనాల సంబరాలు
- భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు



**సదాశివపేట. జూలై 17 (సిరి న్యూస్) :** బోనాల పండుగను పురస్కరించుకొని సదాశివపేట లోని భవిత జూనియర్ కళాశాలలో గురువారం నాడు ఘనంగా బోనాల సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి సూచిక అని ఈ పండుగ వల్ల విద్యార్థులలో తెలంగాణ సంస్కృతి ఆచారాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని, అందుకే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బోనాల సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. భవిత కళాశాల నుండి పురవీధుల గుండా దుర్గా భవాని మాతకు బోనాలను సమర్పించుకోవడం జరిగింది. పోతురాజుల విన్యాసాలు విద్యార్థుల ఆటపాటలతో సంతోషంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగినదని ఇది మన తెలంగాణ ఆచారమని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి, అధ్యాపకులు మల్లేశం, వీరన్న చారి, గోపాల్, నీలోపత్తురెడ్డి, కృష్ణ, సుజాత, సంతోషి, విజయలక్ష్మి, ఉమారాణి, తేజస్విని మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

- కార్మిక శాఖ మంత్రికి వినతి పత్రం

**గుమ్మడిదల, జులై 17 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలో ఎన్నో రకాల పరిశ్రమలు ఉన్నందున ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని కాపాడేందుకు అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక వెంకటస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక వెంకటస్వామి గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుమ్మడిదల మండలంలో అనేక రసాయన పరిశ్రమల తో పాటు గ్రామాలలో జరిగే ప్రమాదాలను నివారించేందుకు అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పరిశ్రమలలో పనిచేసే కార్మికులు చాలా మంది ఉన్నందున వైద్య పరంగా ఆరోగ్య సేవలు అందించేందుకు ఎస్ ఐ హాస్పిటల్ ఉన్నందున భవనం పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, మాజీ ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ లు తులసీదాస్, జయశంకర్ గౌడ్, మైనారిటీ సంఘం మండల అధ్యక్షులు అస్గర్, నాయకులు ఇప్ప రాంరెడ్డి, మ్యాకల యాదగిరి శంకర్, గడ్డం యాదగిరి ప్రదీప్ రెడ్డి, చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, రాహుల్ యాదవ్, కుమ్మరి వెంకటేష్, వినోద్ దళిత సంఘం నాయకులు తుడుం శ్రీనివాస్, అన్నారం బిక్షపతి, నీరుడి రమేష్, తేలు నరసింహులు, మల్లెపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వాగులు, వంకలు కబ్జాలు

- అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్, జులై 17 (సిరి న్యూస్) :** ప్రస్తుతం ఇది వర్షాకాలం వర్షపు నీటి ప్రవాహం ఇప్పుడున్న వాగులు వంకల ద్వారా పోవడం చాలా కష్టంగా మారింది ఆనీరంత ఇండ్లలోకి చేరే అవకాశం ఉంది ఎందుకంటే నీరు ప్రవహించే వాగులు వంకల విస్తీర్ణాన్ని చాలా చోట్ల కబ్జాలకు గురి అయింది ఇది అధికారుల నిర్లక్ష్యమే వర్షపు నీరు ప్రవాహామై పోతున్నప్పుడు వాటిని ఆపడం గాని దారి మళ్లించడం గాని చట్టరిత్య నేరం కానీ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి లంచాలకు మరిగి వర్షపు నీటి ప్రవాహాన్ని కుదించి మరలిస్తున్నారు లంచాలు తీసుకొని NOC లు ఇస్తున్నారు దీనికి ఉ÷ దోబీ నాలా వాగు ఈ వాగు జహీరాబాద్ మండలంలోని గోవింద్ పూర్ గ్రామం నుండి జహీరాబాద్ మండలం మరియు పట్టణ ప్రాంతాల నుండి పోయి చివరకు నారింజలో కలుస్తుంది దీని ప్రవాహం చాలా ఉధృతంగా ఉంటుంది ఈ వాగు పట్టణ శివారులో చాలా చోట్ల కుదించి కబ్జాలకు గురి అయింది డ్రీమ్ వ్యాల్యు కాలనీ దగ్గర కుదించారు వర్షాలు ఉధృతం అయినప్పుడు నీళ్ళన్ని కాలనిలోకి వస్తున్నాయి ఆతర్వాత ముందుకెళ్లే వాగునే దారి మళ్లించారు మరియు ఇంద్రప్రస్త కాలనీ వద్ద నీటి ప్రవాహాన్ని దారి మళ్లించారు ఇంకా ముందుకెళ్తే వాగు విస్తీర్ణాన్నే తగ్గించారు,అధికార పార్టీ నాయకులు ప్రజలకు మంచి చేయాల్సింది పోయి వారే కబ్జాలకు పూనుకొంటున్నారు అధికారులపై వత్తిడులు తెచ్చి మామూళ్లు ఇచ్చి NOCలు తీసుకుంటున్నట్లు తెల్సింది అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు,ఈ వాగు ప్రవాహం వల్ల గతంలో డ్రీమ్ ల్యాండ్ కాలనీ,ఇంద్రప్రస్థ బై పాస్ ప్రక్కన గల కాలనీలు మొత్తం జలమయం అయ్యాయి, పట్టణ ప్రాంతం మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల భూముల ధరలు బాగా పెరిగినందువల్ల ఇక్కడో బయటి నుండి వచ్చిన రియల్ వ్యాపారులు నీటి ప్రవాహం గల వాగులు వంకలను కుదించి మూసివేస్తూ అధికార పార్టీ అండదండలతో అధికారులను లోబర్చుకొని వ్యాపారులు కోట్లు గడించాలన్న ఆలోచనతో సామాన్య ప్రజలకు నీటిలో మునిగే ప్లాట్లను విక్రయించి మోసగిస్తున్నారు దీనికి అధికారులు వంత పాడుతున్నట్లు అనిపిస్తున్నది అధికారులు గుర్తించుకోవాలి వారికిచ్చే జీతం ప్రజల సొమ్ము నిబంధనలను పాటించి నాళాలను కాపాడి జహీరాబాద్ జలమయం కాకుండా కాపాడాల్సిన బాధ్యత వారిపైన ఉన్నది లేని ఎడల ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్,నాయకులు శివకుమార్ లు ఉన్నారు



# విద్యాభివృద్ధికి నిరంతర కృషి

- జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**పటాన్ చెరు, జూలై 17 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం పరిధిలోని భానూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారం ఎప్పుడు ఉంటుందని జిల్లా బీ జె పి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి చెప్పారు. మండల పరిధిలో జిల్లా పరిషత్ బానూర్ ఉన్నత పాఠశాల ను ఆమె గురువారం ప్రిన్సిపల్ కోరిక మేరకు సందర్శించి విద్యార్థులు, తల్లి దండ్రులతో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని చెప్పారు. విద్యార్థులు మంచి ర్యాంకు లు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ దాక్షాయని, టీచర్లు, మండల బిజెపి అధ్యక్షులు వీరేశం, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి. మల్లేశం, ప్రవీణ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జొన్న రైతుల బకాయిలు చెల్లించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- మార్కు ఫెడ్ అధికారికి వినతి పత్రం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జొన్న రైతులకు బకాయిలు ఉన్న 52 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా మార్కు ఫెడ్ అధికారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జొన్న రైతులు డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.85వేల ఎకరాలలో 25 వేల మెట్రిక్ టన్నుల జొన్న దిగుబడి అయిందని అన్నారు.రైతులు గత నాలుగైదు నెలలుగా మార్కె ఫెడ్ కు జొన్నలు అమ్మిన నేటికీ డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. వ్యవసాయ పెట్టుబడులకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 6527 మంది రైతులకు రావాల్సిన 52 కోట్ల రూ. లు తక్షణమే డబ్బులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని రైతులకు ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, రైతులు రవి, అంజయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పోరాటం




- రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్
- ఇంటి స్థలాల కోసం త్వరలో ఉద్యమం
- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :** జర్నలిస్టుల హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడే సంఘం టి యు డబ్ల్యూజే (ఐ జేయు) మాత్రమే నని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే పైసల్ అన్నారు. గురువారంనాడు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ దశాబ్దాలుగా జర్నలిస్టుల కోసం తమ సంఘం పోరాడుతుందని చెప్పారు. మండల స్థాయి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను సాధించడం లోనూ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంలోనూ తమ సంఘం ఎంతో కృషి చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో హెల్త్ కార్డుల గురించి అనేకసార్లు విన్నవించామని, ఫలితం లేకపోయిందని చెప్పారు ఈ ప్రభుత్వ హయాంలో కూడా అదే నిర్లక్ష్యం కనబడుతోందన్నారు. త్వరలో దీనిపైన ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరిని కలిసి తొలుతగా విన్నవిస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే అవసరమైతే మహాధర్నా చేపడతామని తెలిపారు. వచ్చే ఆగస్టు నెల రెండో తేదీ వరకు జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా యూనియన్ అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ.. జిల్లాలోని అనేక మంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు రాలేదని చెప్పారు జిల్లా కేంద్రంలో సంగారెడ్డి తో పాటు అనేక చోట్ల జర్నలిస్టులు విన్నవిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు అందుకని త్వరలో దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును అందించేందుకు తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్దిక్, హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, అజిత్, సిద్దన్న పాటిల్, పరంజ్యోతి, మసూద్ ఖాన్, మథీన్, మల్లేశం, బాసిత్, విజయరాజు, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సత్యనారాయణ, వెంకటేష్ యాదగిరి, హాజీ, నరేష్, మినాజ్, ఆంజనేయులు సంతోష్, హరి, కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన సభ్యత్వ నమోదు




**పటాన్ చెరు, జూలై 17 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం లో రెండో రోజు కూడా పటాన్ చెరు మండలం లో కొనసాగింది. ఇస్నాపూర్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, పాశమైలారం అప్పర్ ప్రైమరీ స్కూల్, నందిగామ యుపిఎస్, భానూర్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ పాటీ యుపిఎస్ స్కూల్, తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేసాం. మండల అధ్యక్షులు మహారెడ్డి విఠల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విశ్రాంత ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ కే వి రవీందర్, రాష్ట్ర బాధ్యులు ధన్ రాజ్, రామానుజం, దేవీ దాస్, శ్రీకర్, భగత్ సింగ్ పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్టీ కమిషన్ మెంబెర్ కు వినతి



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి విచ్చేసిన జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాట్రోత్ హుస్సేన్ నాయక్ కి గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ ల డి.ఐ. సి పెండింగ్ సబ్సిడీ రుణాలను, 2020-2021 సంవత్సరానికి చెందిన గిరిజన శాఖ లో ఓనర్ కన్ డ్రైవర్, గిరిజన సంక్షేమ ప్రభుత్వ సబ్సిడీ పథకాలను అమలు చేయాలని, గిరిజన తాండల్లో రేషన్ షాపు లను ఏర్పాటు చెయ్యాలని గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ చౌహన్, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు కొండాపురం జగన్ లు పాల్గొన్నారు.

# న్యాయ అవగాహన సదస్సు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సుచనలతో జిల్లా న్యాయ సేవాాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య జహీరాబాద్ నందు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు నందు న్యాయమూర్తి మాట్లాడుతూ ఫోక్సో చట్టం, గృహహింస చట్టం, వరకట్న చట్టం మరియు న్యాయ చట్టాల మీద ప్రత్యేక అవగాహన కల్పించారు, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితంగా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. బాధితులకు ఎటువంటి న్యాయ సహాయం కోరినచో వారికి ఉచితంగా సలహాలు పొందుటకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు సందర్శించి పరిష్కరించుకోగలరని అన్నారు. న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని బాధితులకు తెలియపరిచారు. ఈ న్యాయ అవగాహన సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, డి డబ్ల్యూ ఓ లలిత కుమారి, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 23న విద్య సంస్థల బందును జయప్రదం చేయండి




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :** పి డి ఎస్ యు. ఎస్ ఎఫ్ ఐ సంఘాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బందుకు సహకరించాలని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేఫీజుల రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23న విద్య సంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ లు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ ధ్వజమెత్తారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. అదే విధంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో,డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్న ప్రైవేటు పాఠశాలల,జూనియర్ కళాశాలల యాజమాన్యాలు,విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు జిల్లా నాయకులు శ్రీకాంత్ని, తిన్, ముకెందర్, అంబర్, సింగ్, మస్నీత్, అరుణ్ లు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (సిరి న్యూస్) :** జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో ఫిర్యాది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తన మైనర్ బాలిక (8-సంవత్సరాలు) ను వారి ప్రక్కన ఇంట్లో నివాసం ఉంటున్న నిందితుడు కేల్ల సూర్యరావ్ (65) చాక్లెట్ ఆశచూపి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని జిన్నారం పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ లాలూ నాయక్ ఎస్ఐ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి జయంతి నిందితుడు కేల్ల సూర్యరావ్ కు 5-సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ: 5000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి లాలూ నాయక్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత ఎస్ఐ భరత్ భూషణ్, కోర్ట్ లైజనింగ్ అధికారి హెడ్.కానిస్టేబుల్ శంకర్, కె.సత్యనారాయణ ఎస్ఐ. లను ఎస్పీ అభినందించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.